# :: "సుందరకాండ పఠనం" – శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (14.04.2021)

**01.** పల్లవి :

దీనరక్షకుఁడఖిల వినుతుడు దేవదేవుఁడు రాముఁడు !
జానకీపతిఁ గొలువుఁడీ ఘన సమర విజయుఁడు రాముఁడు !!

!! దీనరక్ష !!

**02.** చరణం :

హరుని తారకబ్రహ్మమంత్రమై యమరిన యర్థము రాముఁడు !
సురలఁ గాచి యసురుల నడఁచిన సూర్యకులజుఁడు రాముఁడు !
సరయు నందును ముక్తిచూరలు జనుల కొసఁగెను రాముఁడు !
హరియె యీతఁడు హరవిరించుల కాదిపురుషుఁడు రాముఁడు !!

!! దీనరక్ష !!

**03.** చరణం :

మునుల రుషులకు నభయమొసఁగిన మూలమూరితి రాముఁడు !
మనసులోపలఁ బరమయోగులు మరుగుతేజము రాముఁడు !
పనిచి మీఁదటి బ్రహ్మపట్టము బంటు కొసఁగెను రాముఁడు !
మనుజవేషముతోడ నగజకు మంత్రమాయను రాముఁడు !!

!! దీనరక్ష !!

**04.** చరణం :

బలిమి మించిన దైవికముతో భక్తసులభుఁడు రాముఁడు !
నిలిచి తనసరిలేని వేలుపు నిగమవంద్యుఁడు రాముఁడు !
మెలుపు శ్రీ వేంకటగిరీంద్రము మీఁది దేవుఁడు రాముఁడు !
వెలసె వావిలిపాటి లోపలి వీరవిజయుఁడు రాముఁడు !!

!! దీనరక్ష !!

\- - -